REGD. NO. H 10

విడిప్రతి 0–30 పై.

10–1–69 శుక్రవారం

ఐ. ఆర్. 8 – 68
వరి విత్తనములు
అధునత్తువ విత్తనములు
అన్నిరకముల ఎరువులు
తెగుళ్ల మందులు
రైతు డిపో
బారకాసు — నెల్లూరు.
ఫోన్ : 556.

# జమీన్ రైతు

స్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడు

సంపుటి 41 ★ సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి ★ సంచిక 2

9-1-69 శేది నుండి
నెల్లూరు శ్రీ లీలామహల్ లో
LADY CHAPLIN
అద్భుతమైన
ఆడ గూఢచారి
టెక్నికలర్ సినిమాస్కోప్ చిత్రం



డి. ఎం. కె. అంగ, అర్థ, అధికారబలాన్ని నొక్కి స్వతంత్రపార్టీ అభ్యర్థికి పని చేసింది; బయటనాయకుల్ని ఒక్కర్నీ పిల్చుకోకుండా, స్వంతంగా ఎలక్షన్ ప్రచారాన్ని, వ్యూహాన్ని నిర్వహించుకొని 1,28,201 ఓట్ల మెజారిటీతో దిగ్విజయంపొంది పార్లమెంటు సభ్యుడయ్యాడు శ్రీ కామరాజ్. నాగర్‌కోయిల్ ఉప ఎన్నిక అంతర్జాతీయ ఆసక్తినే రేకెత్తించింది!

### కల్వకుర్తి కాంగ్రెస్ అభ్యర్థిత్వం

## శాంతాబాయినే కేంద్రం నిర్ణయిస్తుందో – బ్రహ్మానందరెడ్డిగారి పట్టుదలే నెగ్గుతుందో!

మహబూబునగర్ జిల్లా కల్వకుర్తి శాసనసభ నియోజకవర్గానికి కాంగ్రెస్ అభ్యర్థి నిర్ణయం విషయంలో బ్రహ్మానంద రెడ్డిగారు, కేంద్రనాయకులతో తాడోపేడో తేల్చుకొనడానికే సంకల్పించుకున్నట్టు తెలుస్తున్నది.

స్వతంత్రంగా పోటీ చేసి కాంగ్రెస్ అభ్యర్థి శ్రీమతి శాంతాబాయి తల్పలీకర్ పై, గతం సార్వత్రిక ఎన్నికల్లో విజయం పొందిన గోపాలరెడ్డి ఎన్నిక చెల్లనేరదని సుప్రీమ్‌కోర్టు తీర్పు చెప్పినందున కల్వకుర్తిలో పునఎన్నిక జరగవలసి వచ్చింది. జనవరి 17 న నామినేషన్లు వేయవలసి వుంటుంది.

గోపాలరెడ్డిగారి ఎన్నిక చెల్లనేరదని శ్రీమతి శాంతాబాయి పెట్టుకున్న అర్జీపైన కోర్టు తీర్పుచెప్పింది కనుక ఈ సీటుకు తననే మళ్ళీ అభ్యర్థిగా నిర్ణయించమని ఆమె ప్రదేశ్‌కాంగ్రెస్‌ను, కేంద్ర పార్లమెంటరీబోర్డును కోరింది. అతే ఈమె మళ్లీ పోటీచేస్తే కాంగ్రెస్ ఓటమి తప్పదని బ్రహ్మానందరెడ్డిగారు స్వయంగా తెలుసుకున్న తర్వాత అభిప్రాయపడుతున్నారు. అంతే కాక, ఆ నియోజకవర్గంలో అత్యధిక

**మా హైదరాబాదు విలేఖరి**

సంఖ్యలో గ్రామపంచాయతీలు, సహకార సంఘాలలాంటి సంస్థలు బ్రహ్మానందరెడ్డిగారికి శాంతాబాయిగారిని కాక యువజన కాంగ్రెస్ నాయకుడైన జయపాలరెడ్డిని కాంగ్రెస్ అభ్యర్థిగా ఎన్నిక చేయమని విజ్ఞాపనచేశారు. బ్రహ్మానందరెడ్డిగారు వీటన్నింటినీ కేంద్ర పార్లమెంటరీ బోర్డుకు పంపించారు. శ్రీమతి శాంతాబాయి ఓటమి ఎలా తప్పనిసరి అవుతుందోకూడా ఆయన వివరించారట. కానీ పార్లమెంటరీబోర్డు సభ్యులైన శ్రీ వై. బి. చవాన్ శ్రీ ఎస్. కె. పాటిల్‌గారలు బ్రహ్మానందరెడ్డిగారికి ఉత్తరాలు వ్రాస్తూ శ్రీమతి శాంతాబాయి అభ్యర్థిత్వాన్ని సమర్థించారట. అంతే కాక, సుప్రీమ్‌కోర్టు కేసులో నెగ్గిన కాంగ్రెస్ వాదికే మళ్లీ పునఎన్నికలో కాంగ్రెస్ టికెట్ ఇవ్వాలని కాంగ్రెస్ నిబంధనల్లో వుందనికూడా వారు పేర్కొన్నారట. మొరార్జీదేశాయిగారుకూడా శాంతాబాయి

—తరువాత 7 వ పేజీలో

## జిల్లాలో జూనియర్ కళాశాలలు

### పరిశీలకసంఘం పర్యటన: అల్లూరులో లక్ష వాగ్దానం

జూనియర్ కాలేజీల గొడవ ఒకటి కొత్తగావచ్చింది. ఆవరాంధ్ర చిత్తాలవలె, విద్యకు సంబంధించినంతవరకు మన ప్రభుత్వ విధానాలుకూడా క్షణక్షణమూ మారుతుంటాయి. పాతపద్ధతి స్థానంలో బ్రహ్మాండమైన కొత్తపద్ధతినేదో ప్రవేశ పెడుతున్నట్టు; రెండేళ్ల ఇంటర్మీడియట్, రెండేళ్ళ డిగ్రీకోర్సును పీకి పారేసి; ఒక సంవత్సరం పి. యు. సి., మూడేళ్ళ డిగ్రీకోర్సును ప్రవేశపెట్టింది. అదికూడా చాలదని మామూలు హైస్కూళ్ళను పెద్దవిచేయడానికి హయ్యర్ సెకండరీ స్కూళ్ళుపెట్టి, వాటికి భవనాలు

**మా విలేఖరి**

గివనాలు, లేబొరేటరీలు గిబరేటరీలక్రింద లక్షలుకొట్టడనం వెచ్చించింది. ఇప్పుడు అదీఇదీకాదని మళ్ళీ పాత 'దరువు' కే వచ్చింది. పి. యు సి. పేరుతోనే పాత ఇంటర్మీడియట్‌ను, పాత డిగ్రీకోర్సు వలెనే రెండేళ్ల డిగ్రీకోర్సును పునః ప్రవేశ పెడ్తున్నది. హైస్కూలు దశలో ఒక ప్రధానమైనమార్పు వచ్చింది– తరతరాలుగావున్న ఎస్. ఎస్. ఎల్. సి. కి స్వస్తి చెప్పి, 6 వ ఫారం (ఇప్పుడు ఫారాలు లేవు, క్లాసులే!) లోనే పబ్లిక్ పరీక్ష పెట్టుటకు నిర్ణయించబడింది. విద్యా విధానంలో తరచు జరుగుతున్న ఈ మార్పుల వల్ల పిల్లలు, తలిదండ్రులు గందరగోళంలో పడిపోతున్నారు. ఏ క్లాసునుంచి ఏక్లాసుకు పోవాలోకూడా అర్థం కావడం లేదు. ఈ మార్పులవల్ల ప్రభుత్వానికికూడా విపరీతమైననష్టమే! మాట్లాడితే పుస్తకాను [illegible]; మనవాళ్ళు అంతకంతే తక్కువా అనిపిస్తుంది! పైగా వచ్చేసంవత్సరంనుండి విద్యాబోధన తెలుగులోనేవుంటుంది. ఇంత వరకు సిలబస్‌లు, పాఠ్యగ్రంథాలు వ్రాయించడం జరగలేదు. ఎట్లుండబోతుందో వచ్చేసంవత్సరంనుండి.

ఈ గొడవ పోనీండి. విద్యావిధానంలో వచ్చిన కొత్తమార్పుల పర్యవసానంగా, జూనియర్ కాలేజీలంటూ వెలయబోతున్నాయి. పదవక్లాసు పాసయినవాళ్ళకు ఇందులో ప్రవేశముంటుంది. రెండేళ్లపాటు పి. యు. సి. ఇందులో చదువుకోవచ్చు. ఈ జూనియర్ కాలేజీలను ఎక్కడెక్కడ ఏర్పాటుచేయాల అనేవిషయంలో ప్రభుత్వమే ఒక నిర్ణయం తీసుకొనివుంటే సరిపోయేది. కాలేజీలు ఎక్కడెక్కడున్నాయి,

—తరువాత 7 వ పేజీలో

For:
*Srimathi*
(Silk Saries)
**6 Yards in Border Colours**
**Arakku, Magenta Rust & Violet.**
*
RAYAVARAPU SANKARIAH & SONS,
(Cloth Merchants)
TRUNK ROAD — NELLORE.
(Tel: 138)

మినర్వా లాడ్జి
(అంగూర్‌బాగ్)
లిబర్టీ టాకీస్ రోడ్,
హిమయత్‌నగర్,
హైదరాబాదు.
ఆధునిక సౌకర్యాలతో అందరికీ అందుబాటులో వుండే అందాల గదులు మీ కోసమే ఎదురు చూస్తున్నవి - రాజధాని నగరానికి వచ్చినపుడు ఒకసారి విచ్చేయండి.
★
ప్రొప్రయిటరు :
కె. రాజగోపాలరెడ్డి.
Phone : 38528.

గోరుచుట్టుపై రోకటిపోటు !

# మొలగొలుకుకు మెడ విరుపు

## లక్ష ఎకరాలలో పంట విపరీతంగా నష్టం సంభవించే ప్రమాదం

ఈ సంవత్సరం నెల్లూరు రైతాంగం స్థితి గోరుచుట్టుమీద రోకటిపోటువలెవుంది. అసలు నారువేతలే చాల ఆలస్యంగా జరిగాయి. నారు కాపాడుకోగలిగినవారు, మూడునెలల వయసుగల నారుకూడా వేశారు. నారులేనివారు భూమిని బీడుపెట్టకుండా ఎవరికి తోచినపైరు వారు పెట్టుకున్నారు. దొంగసంబరుకు నవంబరు అదునేకాదు; కాని ఎంతోమంది దొంగ సంబరు వేశారు; ఐ ఆర్.8 వేశారు; ఈశ్వర కోర్టు వేశారు; ఎ. డి. టి. 27 కూడా సాగు చేసినవారున్నారు. ఈసంవత్సరం అంతా గందరగోళంగావుంది. ఒకవిధంగా అననుకూలమైన అదనులో అన్నిరకాలపైర్లూవేసి రైతాంగం ఒక 'ప్రయోగం' చేస్తున్నారా అనిపిస్తుంది. వెనకటిక్కి, అదనుకాకుండా ఏపైర్లు ఎప్పుడెప్పుడు సాగుచేసింది, ఎంతమాత్రం ఫలితం వచ్చింది అయా రైతులు తమ అనుభవాలు వ్రాయగలిగితే, భవిష్యత్తుకు ఎంతో మార్గదర్శకంగా వుంటుంది. రైతులు తప్పక వ్రాయగలరనే అభిప్రాము.

మొలగొలుకు ఆలస్యంగా వేసినా, వర్షాలు తక్కువైనందువల్లనో ఏమో, పైర్లు చాల బాగుండినాయి. అదను తప్పినా దాదాపు మామూలుగా, మామూలుకంటే


రైతులోకం

బాగకూడావుండడం రైతులకే ఆశ్చర్యాన్ని కల్గించింది. పైరు ఎదిగింది, గంట కట్టింది, పెద్దవెన్ను తీసింది! కాని ప్రకృతి దయలేకుండాపోయింది. వెన్నుతీసి, పాలుపోసే సమయంలో మెడవిరుపు తెగులు వ్యాపించింది. కోవూరు తాలూకాలో శివరోలర్ అని అదని ఇదనీ తెగుళ్లు మొదట్నే వ్యాపించి, కొంతనష్టాన్ని కల్గించాయి. ఇప్పుడు ఈ మెడవిరుపు కొరవా సరవా పండిన పంటను నేలపాల చేస్తుంది. మొలగొలుకు రెండు అదునలో సాగైవుంది ఒకటి ముసురు, ఒకటి లేత. మెడవిరుపు ముదురుకు చాల ఎక్కువగావుంది; లేతకు కూడా వ్యాపిస్తున్నదని చెప్తున్నారు. ఐక బిల్క్ హెచ్ 9 రకం కొంత వేసివున్నారు. దీన్ని ముదురు అదునులో వేసినవారు వున్నారు, లేత అదునులో వేసినవారున్నారు. ఈ రకానికిమాత్రం ముదురు అదును పైరుకుకూడా మెడవిరుపు వ్యాపించలేదని అంటున్నారు. లేత ఇప్పుడిప్పుడే వెన్నుతీస్తున్నది; అదీ ఈ తెగులుబారినుండి తప్పించుకుంటుందో, గురియవుతుందో చూడవలసివుంది.

మెడవిరుపు తెగులు మొదటిసారిగా పదేళ్లక్రితం కావోలు విపరీతంగా వ్యాపిం

—కొరవ 10 వ పేజీలో

జాతీయ సమైక్యత,
అంతర్జాతీయ
సుహృద్భావాల
సేవలో
భారత తంతి,
తపాలా శాఖ




1,00,000 పోస్టాఫీసులతో
10,000 టెలిగ్రాఫు ఆఫీసులతో
పది లక్షల టెలిఫోన్లతో
ఈ శాఖ పనిచేస్తున్నది.
60, కోట్ల భారత ప్రజలను
300 కోట్ల ప్రపంచ ప్రజలను
దగ్గరగా చేర్చటం
తంతి, తపాలా శాఖ
కన అదృష్టంగా భావిస్తున్నది.

భారత తంతి, తపాలా శాఖ

మన ఆస్పత్రులు



## రేబాలవారి పిల్లల ఆస్పత్రి

ప్రభుత్వ ఆధ్వర్యాన మరేజిల్లాలో అయినా పిల్లలకు ప్రత్యేక ఆస్పత్రి వున్నదో లేదోగాని, శ్రీ రేబాల లక్ష్మినరసారెడ్డిగారి ఔదార్యంతో నెల్లూరులో మాత్రం ఏర్పడింది. లక్ష్మినరసారెడ్డిగారు దానంచేసిన భవనంలో హాస్పిటలుకు అనుకూలమైన మార్పులు చేర్పులు జరుగుతున్నాయి. ఆపరేషన్ థియేటరు, ఎక్స్-రే రూము వగైరాలు కొత్తగా నిర్మింపబడుతున్నాయి. ప్రస్తుతం పెద్దాస్పత్రికి అనుబంధంగా పిల్లల ఔట్ పేషెంటు విభాగంగా పనిచేస్తున్నా; క్రమేణా 30, 40 పడకలతో ప్రత్యేకమైన పిల్లల ఆస్పత్రిగానే రూపొందబోతుందని డాక్టరు హరిశ్చంద్ర చెప్పారట.

పెద్దవారికంటే పిల్లల వైద్యమే కష్టతరమైంది; సున్నితమైంది; అవసరమైందీను. దీనికి వైద్యశిక్షణేకాదు ఓర్పు. హృదయము అన్నీ ప్రత్యేకంగా కావలసి వుంటుంది. పెద్దవాళ్లను ఏ డాక్టరయినా చూస్తారు; పిల్లలను అందరు డాక్టర్లు చూడలేరు. పిల్లరోగులకు అవసరమైనంతశ్రద్ధ, పెద్దవారికి పట్టలేరు. అందువల్ల పిల్లలకు ప్రత్యేకమైన ఆస్పత్రి, ప్రత్యేకమైన డాక్టర్లు వుండడం అవ

— కొరవ 10 వ పేజీలో

నూరేళ్ళనాటి నెల్లూరు ఆస్పత్రులు

# కుష్ఠు, క్యాన్సరు అనాడే వ్యాపించివుండినాయి!

## ఆత్మకూరు సుఖవ్యాధుల అభాండం

(గత సంచిక తరువాయి)

గతవారం చూశాము— 1867 సంవత్సరంలో నెల్లూరు జిల్లా నాలుగుచెరగులా కలరావ్యాధి ఎంత విపరీతంగా సోకిందో, ఎన్నివేలమంది మరణించారో, ఆ తర్వాత వరసగా మరిరెండేళ్లు మశూచి (స్మాల్-పాక్స్) వచ్చి మరికొన్నివేలమంది ఎట్లా చనిపొయ్యారో కూడా తెల్సుకున్నాము. ఈ వ్యాధులవల్లే 1867–1870 దాకా నెల్లూరు జిల్లాలో మొత్తం 15 వేలమంది మరణించారని కూడా తెల్సుకున్నాము. ఆ రోజుల్లో యీ ప్రాంతాల్లో వ్యాప్తిలోవుండిన మరికొన్ని వ్యాధుల్నిగూర్చి యీ వారం తెల్సుకుందాం. తెల్సుకునేముందు వొక చిన్న విషయం.

1867–1868 లో కావోలు వాక్సినేషన్లు వేయించడమనే కార్యక్రమం నెల్లూర్లో తొలిసారిగా జిల్లాస్థాయిలో ప్రారంభించినట్టున్నారు. జిల్లాకంతటికీకల్పి వొకసూపరింటెండెంట్, వారితోబాటు 10 మంది వ్యాక్సినేటర్లు పూట్నపూట్లటికిగి 'పచ్చ పొడుస్తూ' వుండేవారు. నెల్లూరు మున్సిపాల్టీకూడా ప్రత్యేకంగా వొకవాక్సినేటర్ నియామకం అప్పుడే జరిగినట్టున్నది.

వాక్సినేషన్ల ప్రస్తావన వచ్చిందిగాబట్టి, వొక అధికప్రసంగపుమాట ఇక్కడ చెప్పాలనుకుంటున్నాము. వాక్సినేషన్ కని పెట్టింది మనవాళ్ళేనట. విల్‌డ్యూరెంట్ గారి మహా బృహద్గ్రంథం, వొక కొత్త ప్రాయమైనపుస్తకమనదగిన 'హిస్టరీ ఆఫ్ సివిలిజేషన్' అనే గ్రంథసముదాయంలోని "Our Oriental Heritage" అనే సంపుటంలోని వాక్యాలు చూడండి:

Vaccination, unknown to Europe before the 18th

బం. గో. రె.

Century, was known in India as early as 550 A. D. if we may judge from a text attributed to Danwantari, one of the earliest Hindu physicians : "Take the fluid of the pock on the udder of the cow··· upon the point of a lancet, and lance with it the arms between the shoulders and elbows until the blood appears; then, mixing the fluid with the blood, the fever of the small-pox will be produced···"

'కన్యాకుబ్జంలో' ఆక్షావధాను

—కొరవ 10 వ పేజీలో

